AUM SRI SAI RAM

**Sri Sathya Sai Seva Organisations**
Andhra Pradesh

**సర్క్యులర్ సంఖ్య 38/SP/AP** **తే19.12.2022ది**

## SANATHANA SARADHI – NEW YEAR GIFT PROGRAMME

**సాయి సోదర సోదరీమణులకు సాయిరాం!**

**అందరు జిల్లా అద్యక్షులకు, అందరు రాష్ట్ర/జిల్లాపదాధికారులకు, సమితి కన్వీనర్లకు హృదయపూర్వక సాయిరాం!**

**1958వ సంవత్సరం శివరాత్రి నాడు స్వామి వారిచే ప్రారంభించబడి భగవంతుని సందేశములతో కూడి సత్య, ధర్మ, శాంతి, ప్రేమల ద్వారా మానవ జాతి సామాజిక, నైతిక, ఆధ్యాత్మిక అభివృద్ధికి అర్పితమయ్యే అధ్భుతపత్రిక సనాతన సారధి.**

**రాబోవు నూతన సంవత్సరం 2023 సందర్భంగా మనందరం చేయవలసిన ప్రధమ కర్తవ్యము, అందరిని సనాతన సారధి మాస పత్రిక చందాదారులు చేయుట. ఇందులకు మన రాష్ట్రములో గల ప్రతి సమితి నుండి కనీసం వందమంది కొత్త సనాతన సారధి చందాదారులుగానూ, ప్రతి భజన మండలి నుండి కనీసం 20 కు తక్కువ కాకుండా కొత్త చందా దారులుగానూ చేర్పించవలసి యున్నది. దీనిని ఒక ప్రత్యేక ఉద్యమము మాదిరిగా రాబోవు జనవరి (January, 2023) నెలలో చేయ వలసియున్నది. కావున ప్రతి శ్రీ సత్యసాయి భక్తుని ఇంట సనాతన సారధి ఉండే విధముగా మరియు ఆధ్యాత్మిక జిజ్ఞాస గల ప్రతి భక్తుని ఇంట సనాతన సారధి ఉండే విధముగా ఒక చక్కని ప్రణాళికా బద్ధముగా సనాతన సారధి చందాదారులుగా భాగస్వామ్యము చేయవలెను. ఇందు విషయమై ప్రతి కన్వీనరు భాద్యత వహించ వలసియున్నది. కావున రాబోవు జనవరి నెలను, సనాతనసారధి నెలగా భావించి అందరు జిల్లా అద్యక్షులు, రాష్ట్ర/జిల్లా పదాధికారులు, సమితి/భజన మండలి కన్వీనర్లు కృషి చేయగలరని కోరుచున్నాను.**

**గమనిక: సమితి వారీగా మరియు భజన మండలి వారీగా మీ జిల్లాలో కొత్తగా ఎంతమంది సనాతన సారధి చందాదారులను చేర్పించారో మరియు సనాతన సారధి పాత చందాదారుల సంఖ్యను జిల్లా ఆద్యాత్మిక సమన్వయకర్తలు భాద్యత వహించి మీ యొక్క జిల్లా ఐ.టి ఇంచార్జ్ కు రిపోర్ట్ అప్పగించవలయును.జిల్లా అద్యక్షుల వారు ఈ విషయంలో తగుసూచనలు చేయగలరని కోరుచున్నాను. చందాలు చెల్లించగోరు వారు సనాతనసారధి వెనుక భాగంలో సూచించిన విధముగా వివిధ మార్గములలో చెల్లించవచ్చును.** **SCAN & PAY**

సనాతనసారధి పత్రిక వెనుక భాగంలో ఈ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి యుపిఐ పేమెంట్ ట్రాన్సాక్షన్ నంబరు, చందాదారుని పూర్తి అడ్రసు, ఫోన్ నంబరు ఈమెయిల్ అడ్రసు (subscriptions@sssbpt.org)కుగానీ, వాట్సాప్ నంబరు 9440287375 కు గానీ తెలియజేయవలసినదిగా కోరుతున్నాము.

సదా శ్రీ సత్యసాయి భగవానుని సేవలో

**(ఆర్.లక్ష్మణరావు)**
రాష్ట్ర అద్యక్షులు,
శ్రీ సత్యసాయి సేవా సంస్థలు,
ఆంధ్రప్రదేశ్

R Lakshmana Rao - State President, SSSSO AP
9440168606
Sri Sathya Saran, MIG - 8, APHB Colony, Old Srikakulam, Srikakulam - 532 001.
sp.ap@ssssoindia.org
rlaxmanarao@rediffmail.com